విశాలాంధ్ర గుంటూరు జిల్లా

అన్నదాతలకు అండగా ఎమ్మెల్యే ఆర్కే

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని మంచిక లపూడి గ్రామంలో గురు వారం రైల్వే గేట్ సమీపంలో వర్షాల కారణంగా ముంపు నకు గురవుతున్న మాగాణి భూములను గూర్చి రైతులు ఎమ్మెల్యే ఆర్కే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన అధికార యంత్రాంగంతో కలిసి ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించిన వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి తన సొంత ఖర్చులు వెచ్చించి జేసీబీల సహాయంతో కాల్వపూడికతీత పనులు ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో అన్నదాతలకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో నాట్లు వేసుకునేందుకు అనుగుణంగా సొంత ఖర్చులతో కాలువ పూడికతీత పనులు ప్రారంభించారు. వర్షపు నీరు బయటికి తరలించేందుకు రాత్రి పగలు శ్రమించి పూడిపోయిన కాలువలు తవ్వించి తూములు ఏర్పాటు చేశారు. 24 గంటల్లో తమ సమస్యను పరిష్కార దిశగా చర్యలు చేపట్టి అధికారుల పర్యవేక్షణలో కాలువ పూడికతీత పనులు చేపట్టిన ఎమ్మెల్యే ఆర్కేకి రైతులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రిపుల్ ఐటీకి జడ్పీ విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-మంగళగిరి : నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థిని ప్రతిష్టాత్మకమైన నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం రాజీవ్ రత్న గురువారం తెలిపారు. తమ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన బి.అమూల్య(577) నూజివీడు ట్రిపుల్ ఐటీ సీటు సాధించినట్లు తెలిపారు. ఆమెకు ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, టి.రాజారెడ్డి, మదన్ మోహన్, జేమ్స్ వాణి, గీతా వాణి, లక్ష్మిలు అభినందనలు తెలిపారు.

రేపు 'కేర్ వెల్'లో 'ఉచిత వైద్య శిబిరం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 15న మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు స్థానిక గుంటూరువారితోట 7వ లైనులో ఉన్న కేర్ వెల్ హాస్పిటల్ నందు 'లివర్ సమస్యలు'పై ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ డయాబెటాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ నాగూర్ బాషా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లివర్ సంబంధిత సమస్యలతో ఈ శిబిరానికి వచ్చిన పేషంట్‌కు సుమారు రూ.10వేలు విలువ చేసే ఫైబ్రోస్కాన్ చేసి వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయటం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో లివర్ సంబంధిత సమస్యలతో బాధపడే పేషంట్లు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కేర్ వెల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్ భాష తెలిపారు. 8341713713, 9854757999 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు ఓపిక, శక్తి ఉన్నంత వరకు భగవంతుడి సేవలో కొనసాగేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈమేరకు ఇకపై అర్చకులకు అసలు రిటైర్మెంట్ లేకుండా చట్ట సవరణ చేసేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దీనికి హర్షం ప్రకటిస్తూ.. సీఎంకు కృతజ్ఞతలు తెలియజేస్తూ..గుంటూరు బ్రాహ్మణ అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం శంకర్‌విలాస్ సెంటర్‌లోని ప్రకాశం చౌక్‌లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ చిత్రపటానికి బ్రాహ్మణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గుంటూరు అర్బన్ బ్యాంకు డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బ్రాహ్మణ పక్షపాతి అని, బ్రాహ్మణ జాతికి ఆయన తగిన గుర్తింపు, గౌరవం, సముచిత స్థానం కల్పించడమే అందుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో గుంటూరు బ్రాహ్మణ అర్చక సమాఖ్య నేతలు పరుచూరి శ్రీనివాసచార్యులు, పరుచూరి కృష్ణమాచార్యులు, కంతేటి లక్ష్మీనారాయణ శర్మ, చెన్నాభట్ల కాశ్యపశర్మ, గురుదేవ్, కంతేటి శ్యాము, నూరి పార్థసారధి, అన్నం రాజు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బియ్యం, పప్పు ధాన్యము ట్రేడర్స్ ధరల నియంత్రణపై గురువారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశం మందిరంలో జాయింట్ కలెక్టర్ రాజకుమారి అధ్యక్షతన రైస్ మిల్లర్లు, పప్పు ధాన్యాల సంఘాల అధ్యక్షులతో, పంపిణీదారులతో సమీక్ష సమావేశం జరిగింది. ప్రస్తుతం మార్కెట్ నందు స్టీం బియ్యం కేజీ రూ.50, రా బియ్యం కేజీ రూ.56లు, మినపగుళ్ళు కేజీ రూ.115లు ఉన్నవని రైస్ మిల్లర్లు, పప్పు ధాన్యము ట్రేడర్స్ వారు తెలియజేశారు. సామాన్యుడికి బియ్యం, పప్పు ధాన్యాల ధరల అందుబాటులోకి తీసుకురావాలని, రైతు బజారులలో స్టీం బియ్యం కేజీ రూ.44లు, రా బియ్యం రూ.48లు, మినపగుళ్ళు కేజీ రూ.101లు చొప్పున విక్రయించేలా సహకరించాలని కోరారు. ఈ సమావేశములో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆగస్టు 16 నుంచి సీపీఐ బస్సు యాత్ర: జంగాల

విశాలాంధ్ర-గుంటూరు : 'రాష్ట్రాన్ని రక్షించండి - దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 6వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టనున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ తెలిపారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్ నుంచి గురువారం సాయంత్రం వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ప్రజలను మరింత చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా తలపెట్టిన ఈ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలలో కీలక మలుపు కాబోతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ బస్సు యాత్రను ఆదరించి జయప్రదం చేయాలని కోరారు. దేశంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత రోజురోజుకు పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని, పేదలు, అట్టడుగు వర్గాల ప్రజలపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక స్థితిలో దేశం ఉన్నతస్థాయికి వెళ్ళిపోతుందని మోదీ పదే పదే చెబుతున్నారని, కానీ ఆచరణలో మాత్రం కొద్ది మంది గుత్తకోటీశ్వరులు తప్పా మిగిలిన వారి ఆర్థిక స్థితిగతులు అథ:పాతాళానికి చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మను రాజ్యాంగాన్ని తీసుకురావాలనే కుట్ర చేస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాలలో భగత్‌సింగ్ పాఠాన్ని తొలగించి వీరసావర్కర్ పాఠాన్ని పెడుతున్నారని, మహాత్మా గాంధీని తక్కువ చేస్తూ గాడ్సేకు గుడులు కడుతున్నారని విమర్శించారు. మతం అనే కారుచిచ్చును రగిల్చి మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని, దీంతో పేదలు, దళితులు, ముస్లిం మైనారిటీలు భీతిల్లుతున్నారని అన్నారు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు మోదీకి తొత్తులుగా వ్యవహరిస్తుండటంతో రాష్ట్రాన్ని తన గుప్పెట్లో పెట్టుకున్న మోదీ ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు. జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు ఉద్యోగం అంటూ తీరా అధికారంలోకి వచ్చిన తరువాత జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. మద్యాన్ని ఏరులై పారుస్తూ ఆడపడుచుల మంగళసూత్రాలు దూరం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో సీపీఐ ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టడం జరిగిందని, దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు, బహిరంగ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గుంటూరు జిల్లాలో కూడా రెండు రోజుల బస్సు యాత్ర నేపథ్యంలో మంగళగిరిలో చేనేత కార్మికుల సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం, రాజధాని ప్రాంతమైన తుళ్ళూరులో భారీ బహిరంగ సభ, గుంటూరులో అమరావతి రాజధాని అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, ఆయా కార్యక్రమాలలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కార్మిక సదస్సు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక పాతగుంటూరు సీఐటియూ కార్యాలయంలో ఈ నెల 25వ తేదిన ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా కార్మిక సదస్సు జరుగుతుందని, జిల్లాలోని కార్మికులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో కార్మిక సంఘాల నాయకత్వ ఉమ్మడి సమావేశం గురువారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను సమావేశం తీవ్రంగా వ్యతిరేకించింది. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కృష్ణ, నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు ఐక్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ, యావత్ భారతదేశ కార్మికుల లోకాన్ని వారికి తాకట్టు పెట్టే విధంగా తీసుకువస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 'క్విట్ మోదీ-సేవ్ ఇండియా' అనే నినాదంతో దేశవ్యాప్తంగా ఆగస్టు 9న తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ దానిలో భాగంగా ఈ నెల 25న జిల్లా సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుంటూరు జిల్లా కోశాధికారి పుప్పాల సత్యనారాయణ, గుంటూరు నగర గౌరవాధ్యక్షులు సురేష్ బాబు, సీఐటీయూ నగర కార్యదర్శి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

అధ్వానపు రోడ్లపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-గుంటూరు : డొంకరోడ్డు ఐదవ లైన్ నుంచి వెల్ఫేర్ సెంటర్ వరకు అధ్వాన్నంగా తయారైన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రహదారిని గురువారం పరిశీలించిన సీపీఐ శ్రేణులు నిరసన తెలియజేశారు. కోట మాల్యాద్రి మాట్లా డుతూ గత రెండేళ్ల క్రితం నెహ్రూనగర్ నుంచి హరి హర మహల్ ట్యాంకుల వరకు పైపులైన్‌ను రూట్ మ్యాప్‌లో మార్చి చేసి డొంకరోడ్డు మీదుగా పైప్ లైన్ నిర్మాణం చేపట్టారన్నారు. రెండు సంవత్సరాలు అయినా కాంట్రాక్టర్ పైపులైన్ కోసం పగలగొట్టిన రోడ్డును అట్లే ఉంచినప్పటికీ నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఆ రహదారి నిర్మాణం పూర్తి కాలే దని, దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని చెప్పారు. వెంటనే నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకొని రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం వలన డొంకరోడ్డు నుంచి శారదకాలనీ వరకు ఉన్న రోడ్డు రద్దీ తగ్గడమే కాకుండా ఐదో లైన్ నుంచి శ్రీనగర్ వరకు ఈ రోడ్డును ఉపయోగించుకోవడం వలన ట్రాఫిక్ సమస్య లేకుండా పోతుందని వెల్లడించారు. 51వ డివిజన్ కార్యదర్శి ఎస్కే వలి మాట్లాడుతూ నగరాభివృద్ధికి పన్నులు కడుతున్న ప్రజ లలో ఈ ప్రాంత ప్రజలు కూడా ఉన్నారని, నగరపాలక సంస్థ నూతన పాలకవర్గం దృష్టిపెట్టి డొంకరోడ్డే కాకుండా నగరంలోని రోడ్లన్నీ మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి యశ్వంత్, 53వ డివిజన్ సహాయ కార్యదర్శి ఎస్కే రసూల్, చిరు వ్యాపారుల సంఘం నాయకులు ధూపాటి వెంకటరత్నం, కల్లూరి రమణయ్య, దూదిపల్లి మహా లక్ష్మయ్య, కొండ్ల మాలకొండయ్య, చెరుకూరి రమణయ్య, కోటపాటి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి సర్పంచులు గైర్హాజరు

విశాలాంధ్ర-మేడికొండూరు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మన్నవ స్వప్న అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి మేడికొండూరు, పేరేచర్ల, గుండ్లపాలెం, పాలడుగు సర్పంచులు మాత్రమే హాజరు కాగా పదిమంది వైసిపి పార్టీ సర్పంచులు గైర్హాజరవటంపై స్థానికంగా చర్చనీయాంశమైంది. సర్వసభ్య సమావేశ వేదికపై తాడికొండ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జీ కత్తెర సురేష్ కుమార్ కూర్చోవడంపై వైసిపి సర్పంచులలో అసంతృప్తిగా ఉండటంతో వారు గైర్హాజరైనట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. సభా వేదికపై ఏ హోదాలో కత్తెర సురేష్ కుమార్ కూర్చున్నారో అని అధికారులు గుసగుసలాడుతున్నారు. ఈ సమావేశంలో మేడికొండూరు సర్పంచ్ పూల నాగమణి విద్యుత్ శాఖ అధికారులపై తీవ్ర స్థాయి విమర్శలు చేశారు. ప్రతి సర్వసభ్య సమావేశానికి విద్యుత్ శాఖ ఏఈ గైర్హాజరు అవడంపై నాగమణి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో ఎక్కడ విద్యుత్తు సమస్యలు ఎదురైన సిబ్బంది సకాలంలో స్పందించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో కే ప్రభాకర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-తాడేపల్లి : కేబినెట్ సమావేశంలో దాదాపు 60 వేల ఎకరాలకు చెందిన అసైన్డ్ భూములు దళిత రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా యాజమాన్య హక్కులను కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ గురువారం ఏంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఏకలవ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భూమిలేని నిరుపేదలకు లంక భూముల కేటాయింపునకు మంత్రి వర్గ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో కులవృత్తులు చేసుకునే వారికి ఇచ్చిన ఇనామ్ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించేందుకు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి క్యాబినెట్‌లో విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, దీంతో 1.13 లక్షల మంది బీసీలకు ప్రయోజనం కలగనుందన్నారు. 1996 రెవిన్యూ గ్రామాల్లో ఎస్సీలకు స్మశాన వాటికల ఏర్పాటుకు రాష్ట్ర విభజనకు ముందు ల్యాండ్ పర్చేజ్ స్కీం కింద దళితులకు ఇచ్చిన 16,213 ఎకరాలకు సంబంధించి కట్టాల్సిన రుణాలను మాఫీ చేసిందని అన్నారు. ఈ భూములపై పూర్తి హక్కులను దళితులకు కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు, కృష్ణ, ఎన్టీఆర్ వికలాంగుల విభాగం రీజినల్ కోఆర్డినేటర్ దొండపాటి మధు కిరణ్, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, మాజీ కౌన్సిలర్ వేముల లక్ష్మీ రోజా, ప్రకాష్, మోహన్, బాబి, అంబారావు, ఉప్పు శ్రీను, కొండ, నాసర్ వలి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షా ప్రతి కుటుంబానికి రక్ష: కత్తెర

విశాలాంధ్ర-ఫిరంగిపురం: జగనన్న సురక్షా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రక్ష అని గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా మండలంలోని తక్కెళ్ళపాడు, పొనుగుపాడు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్షా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 11రకాల సేవలకు సంబంధించి తక్షణమే అధికారులు మంజూరు చేసిన వివిధ రకాల ధృవ పత్రాలను సురేష్‌కుమార్ లబ్ధి దారులకు అందజేసిన ఆయన సురక్షా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల వద్దకు పాలనను ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సేవలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని రానున్న ఎన్నికల్లో జగనన్ననే ముఖ్యమంత్రిని చేయల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ, మార్పుల శివరామిరెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, మున్నంగి సుదాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి విజయలక్ష్మీ, సర్పంచ్ విజయలక్ష్మి, మెల్కియా , మరియబాబు, ఎంపిడివో దాసరి అనురాధ, తహశీల్దార్ డి.పద్మనాబుడు, వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గృహ సారధులు, తదితరులు పాల్గొన్నారు.

రాయప్ప మరణం బాధాకరం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని హౌస్‌గణేష్ గ్రామ మాజీ సర్పంచ్ కంచేర్ల రాయప్ప అకస్మిక మరణం వైసీపీ పార్టీకి తీరని లోటని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం గుండెపోటుతో అకస్మికంగా మృతి చెందిన రాయప్ప మృతి సమాచారం తెలుసుకున్న సురేష్‌కుమార్ గురువారం హౌస్‌గణేష్ గ్రామానికి విచ్చేసి రాయప్ప మృత దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళలర్పించారు. రాయప్ప సర్పంచ్‌గా పదవి కాలంలో పార్టీలో చురుగ్గా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన రాయప్ప సేవలను గుర్తు చేశారు. రాయప్ప కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని సురేష్‌కుమార్ కుటుంబ సభ్యులకు బరోసా ఇచ్చారు. మృతుడు రాయప్పకు భార్య కంచెర్ల శాంతకుమారి, నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ,, మార్పుల శివరామిరెడ్డి, మున్నంగి సుధాకర్‌రెడ్డి, చేవూరి రామ్మోహన్‌రెడ్డి, ,ఎంపిటిసి సాలె నాగరాజు, సర్పంచ్ వేల్పుల వీరయ్య, చికెన్ జోసప్, గుమ్మడి శ్యామ్ బాబు, వడ్రాని కస్పారావు, పచ్చల జోజి తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో హైటెక్ హ్యాక్ థాన్

విశాలాంధ్ర-తాడేపల్లి: వాతావరణంలో వచ్చే మార్పుల గురించి పరిశోధనల గురించి బిటెక్ విద్యార్థులకు జాతీయ స్థాయి హైటెక్ హ్యాక్ థాన్ పేరుతో నిర్వహించే పోటీలకు విద్యార్థులు ఈ నెల 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్శిటీలోని న్యూ సెమినార్ హాలులో స్కిల్లింగ్ మరియు ఇసిఇ విభాగాల అధ్వర్యంలో హ్యాక్ థాన్ ను సంయుక్తంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన కెఎల్ యు ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కె.రామకృష్ణ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యంగా ఇసిఇ విద్యార్థులు వాతావరణంలో జరిగే మార్పులు, ఇసిఇ విభాగంలో పట్టా సాధించిన వారికి ఆర్థిక అభివృద్ధితో పాటు ఉద్యోగ అవకాశాలు. ఉద్యోగ భద్రత వంటి పలు అంశాల గురించి ప్రసంగించారు. ఈ అంశాలపైన పరిశోధన చేసి నమూనా పరిష్కారాలు చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన బృందాలకు నగదు బహుతులు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఛానల్ పొడిగింపునకు నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు ఛానెల్ పొడిగింపునకు వెంటనే నిధులు మంజూరు చేయాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గోళ్ళ ప్రభాకర్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శులు మేళం సైదయ్య, కొత్తపల్లి కోటేశ్వరరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుంటూరు ఛానెల్‌ను పర్చూరు వరకు పొడిగించాలని రైతులు జిల్లా కలెక్టరేట్ ఎదుట 16 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేకపోవడం దుర్మార్గమని అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఛానెల్ పొడిగింపు పనులు చేపట్టకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి గుంటూరు ఛానెల్ పొడిగించి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

లోకేష్ సమక్షంలో టీడీపీలోకి చేరికలు

విశాలాంధ్ర-మంగళగిరి : అరాచక సర్కారుని గద్దెదింపేందుకు ప్రజల్ని చైతన్యం చేసేందుకు యువగళం పాదయాత్ర చేపట్టిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంట జనం దండులా కదిలి వస్తున్నారు. ఊరూవాడా, పల్లెపట్టణం యువగళమై నినదిస్తోంది. తనపైనా, తనకుటుంబంపైనా ఫేక్ ప్రాపగాండ చేస్తున్న వైసీపీ నేతలపై పెట్టిన క్రిమినల్ పరువునష్టం కేసులలో కోర్టు వాంగ్మూలం నమోదు కోసం పాద యాత్రకి లోకేష్ విరామం ఇచ్చారు. జనజైత్ర యాత్ర ఆగిన రోజే చేరికల జాతర మొదలైంది. ఉండవల్లిలోని నివాసంలో గురువారం నారా లోకేష్ సమక్షంలో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలతో పాటు ఎస్సీ, బీసీ, మైనార్టీ సామాజికవర్గాలకు చెందిన 495 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. తెలుగు దేశం వస్తేనే రాష్ట్ర ప్రగతి, ప్రజాసంక్షేమం సాధ్యమని లోకేష్ అన్నారు. వడ్డేశ్వరం గ్రామానికి చెందిన 305 కుటుంబాలు చేరారు. దుగ్గిరాల మండలం పెద్దపాలెం గ్రామ సచివాలయ కన్వీనర్ బుల్లా కోటేశ్వరరావుతో పాటు 13 కుటుంబాలు, వారు, దుగ్గిరాల మండలం మోరంపూడి గ్రామానికి చెందిన మాజీ వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఇత్తడి ప్రేమ్ కుమార్ (చంటి)తో పాటు 35 కుటుంబాలు, మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు, మంగళగిరి పట్టణానికి చెందిన 20 కుటుంబాలు, తాడేపల్లి పట్టణం 5వ వార్డుకు చెందిన బోనే గణేష్‌తో పాటు 25 కుటుంబాలు, ఉండవల్లి గ్రామానికి చెందిన 35 కుటుంబాలు, దుగ్గిరాల నుంచి 12 వైసీపీ కుటుంబాల వారు టీడీపీలో చేరారు.

పేదలకు రక్ష జగనన్న సురక్ష

విశాలాంధ్ర-మంగళగిరి : జగనన్న సురక్ష పేద ప్రజలకు శ్రీరామ రక్ష వంటిదని ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. గురువారం నగరంలోని టీటీడీ కళ్యాణ మండపం ఆవరణలో ద్వారకానగర్, ఇందిరానగర్ సచివాలయల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి పొరపాటుగా మిగిలిపోయిన అర్హులను కూడా తలుపుతట్టి మరీ మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష అన్నారు. వివిధ రకాల సర్టిఫికెట్లు జారీ చేస్తారని, అందులో భాగంగా ఆదాయ, కుల, డేట్ ఆఫ్ బర్త్, కొత్త రేషన్ కార్డు, ఆధార్ కార్డులో మార్పులు-చేర్పులు చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి సేవా రుసుం లేకుండానే 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ హేమమాలిని, అసిస్టెంట్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు, డిప్యూటీ తహశీల్దార్ రమణ రాజు, రెవెన్యూ అధికారి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎన్ఎస్ఏ అధ్యక్షురాలిగా డాక్టర్ విజయ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 9న కర్నూలులో జరిగిన ఏపీ న్యూరో సైంటిస్ట్ అసోసియేషన్-2023 30వ వార్షిక రాష్ట్ర స్థాయి సదస్సులో లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పి టల్, సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ ఏపీ న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్‌కు ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని న్యూరాలజిస్టులు, న్యూరో సర్జన్లచే ప్రారంభించిన అసోసియేషన్‌కు ఆమె 31వ అధ్యక్షురాలు. ప్రస్తుతం ఈ అసోసియేషన్లలో మొత్తం 655మంది న్యూరో స్పెషలిస్టులు ఉన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రొఫెషనల్స్‌కు సీఎంఈ, అకడమిక్స్, పబ్లిక్ ఎడ్యుకేషన్, వైద్య విద్యార్థులకు ఎడ్యుకేషన్ ఆక్టివిటీస్‌లలో న్యూరోసైన్స్ ప్రత్యేకతను ప్రోత్సహించటానికి సీనియర్ల వారసత్వాన్ని తాను కొనసాగిస్తున్నట్లు డాక్టర్ విజయ తెలిపారు. ఈ సంవత్సరం డాక్టర్ విజయ నేతృత్వంలోని ఏపీ ఎన్ఎస్ఏ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఎంపిక చేసిన థీమ్ 'బ్రెయిన్ హెల్త్ ఫర్ ఆల్'. అన్ని వయస్సుల వారిలో కలుగు వైకల్యానికి నాడీ వ్యవస్థ సంబంధిత రుగ్మతలు ప్రధాన కారణమని, ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు రెండవ ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. ప్రతి సంవత్సరానికి 90లక్షల మరణాలు సంభవిస్తున్నాయని, ముఖ్యంగా నరాల వ్యాధులు బ్రెయిన్ స్ట్రోక్ 42.2శాతం, మైగ్రేన్ 16.3శాతం, డిమెన్షియా 10.4శాతం, మెనింజైటీస్ 7.9శాతం, ఎపిలెప్సీ 4.9శాతం అభివృద్ధి చెందు తున్న దేశాలలో మహిళలు, పిల్లలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని చెప్పారు. సరైన అవగాహన, జీవనశైలిలో మార్పులు, రిస్క్ ఫ్యాక్టర్స్ నియం త్రణతో నరాల సమస్యలు నివారించవచ్చని ఆమె వెల్లడించారు.

ప్రజా సింహ గర్జన మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 23వ తేదీన నాగార్జున యూనివర్సిటీ ఎదురు ప్రజా చైతన్య వేదిక ప్రాంగణంలో బోడె రామచంద్ర యాదవ్ నేతృత్వంలో జరిగే ఆంధ్రప్రదేశ్ ప్రజా సింహ గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం సాయంత్రం తాడేపల్లి నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద గల ఉన్న శ్రీ కృష్ణుడు గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ బడుగు జీవుల బాగు కోసం అన్నదాతల భరోసా కోసం ఆడపడుచుల భద్రత కోసం యువత భవిత కోసం రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఈ నెల 23వ తేదీన నాగార్జున యూనివర్సిటీ ఎదురు జరిగే ప్రజా సింహగర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పాల రమేష్ యాదవ్, తాడిబోయిన వెంకట నవీన్, సుధాకర్ యాదవ్ , ధనుంజయ్, వేణుగోపాల్ రెడ్డి, బ్రహ్మ యాదవ్, గోపి, శ్రీను, శ్రీకృష్ణ మందిరం కమిటీ తదితరులు పాల్గొన్నారు.

గృహ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ వర్తింపజేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇళ్లలో పని చేసే కార్మికుల (గృహ కార్మికులకు)కు పీఎఫ్, ఈఎస్ఐలు వర్తింపజేయాలని గృహ కార్మికుల సమైక్య ఆంధ్రప్రదేశ్ (డిడబ్ల్యూఎఫ్ ఏపీ)రాష్ట్ర సెక్రెటరీ సిస్టర్ వ్యాకుల మేరీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక మల్లికార్జునపేటలో గృహ కార్మికుల సమైక్య ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో గృహ కార్మికులు తమకు ఈఎస్ఐ, పిఎఫ్‌లు వర్తింపజేయాలంటూ పోస్ట్ కార్డు క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు ఈఎస్ఐ, పీఎఫ్‌లు వర్తింప చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సిస్టర్ వ్యాకుల మేరీ మాట్లాడుతూ 2017లో డిడబ్ల్యూఎఫ్ ఏపీ రిజిస్టర్ కాబడిన సంస్థ అని, దీనిలో 2300 మంది గృహ కార్మికులు ఉన్నట్లు తెలిపారు. నాలుగు ఇళ్లలో పనిచేసే వీరు ఇప్పుడు రెండు ఇళ్ళలో పని చేయటంతో ఆర్థికంగా ఎంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో వారిని ఆర్థికంగా బలవపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈఎస్ఐ, పీఎఫ్‌లో వారిని భాగస్వాములు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గృహ కార్మికులను ఈఎస్ఐ, పీఎఫ్‌లలో భాగస్వాములు చేయాలని కోరుతూ పోస్ట్ కార్డులను గురువారం పోస్టు ద్వారా ప్రధాని నరేంద్ర మోడీకి పంపించారు. ఈ క్యాంపెయిన్‌లో డిడబ్ల్యూఎఫ్ నగర సెక్రటరీ బి.లావణ్య, నగర ప్రసిడెంట్ ఆర్.దుర్గా, ప్రిన్సిపల్ ఆఫ్ మనోవికాస కేంద్రం సిస్టర్ ఐడా, సిస్టర్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL PRINCIPAL DISTRICT JUDGE AT KOTHAGUDEM

MAT O.P.No 97 of 2022

Between:
Burugu Durga devi & others - **Petitioners**
And
Venkata Srilaxmi traders & Other - **Respondents**

To,
R1: Venkata Sri Laxmi Traders, Rep by Ravindra reddy Mullangi, Occ: Owner of the crime vehicle, R/o: H.No: 11-529, shop 5, RRV complex, Thatikonda, Amravati Road, Guntur Dist. Andhra Pradesh State.

NOTICE

Whereas the above named Claim petitioners filed the case for compensation, the claim petitioners filed the case due to death in accident dated: on **18-04-2022 at about 10:30 hours** at Near Mahalaxmi Temple, Penagadapa Village, Chandru gonda Mandal, Bhadradri Kothagudem Dist., Telangana Stage. The claim petitioners filed for compensation against the respondents. Respondent No.1. not received any summons from the Hon'ble court, the hon'ble courted ordered published the publication respondent No.1 appear before the Hon'ble court on or before **03-08-2023** for your appearance or your appointed an advocate in the above case.

Hence you are hereby directed to appear before the above said court **at 10- 30A.M. on:03-08-2023** either in person or through your counsel, failing which matter will be decided in your absence, decided exparty.

(By Order of the Court)
Sd/- **B.MADHAVA RAO**
A. APARENDRA PRASAD
S.PRAVEEN KUMAR, B. DEVADAS,
DODDA PRASAD
ADVOCATES, KOTHAGUDEM
Cell: 9949879262

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL PRL DISTRICT JUDGE AT KOTHAGUDEM

MATOP No 101 of 2022

Between:
Vaddiboyina Durga & others - **Petitioners/Claim Petitioners**
And
Mullangi Raveendra Reddy
Venkata srilakshmi Traders & Others - **Respondents/ Respondents**

To,
R1. Mullangi Raveendra Reddy, Venkata Srilakshmi Traders, Occ: Owner crime vehicle, R/o: H.No: 11-529, Shop No:5, RRV Complex Amaravathi road, Thadikonda Village, Guntur Dist. Andhra Pradesh State.Cell:9640294656.

NOTICE

Whereas the above named Claim petitioner filed the case for compensation, the claim petitioner filed the case due to death in accident dated: on **18-04-2022 at about 10:30 hours** at Near Mahalaxmi Temple, Penagadapa (v), Chandrugonda Mandal, he was died on: **19-04-2022, 12:56hrs** The claim petitioner filed for compensation against the respondent. Respondent No.1. not received any summons from the Hon'ble court, the hon'ble courted ordered published the publication respondent No.1 appear before the Hon'ble court on or before **03-08-2023** for your appearance or your appointed an advocate in the above case.

Hence you are hereby directed to appear before the above said court **at 10-30A.M. on:03-08-2023** either in person or through your counsel, failing which matter will be decided in your absence, decided exparty.

(By Order of the Court)
Sd/- **B.MADHAVA RAO**
A.APARENDRA PRASAD
S.PRAVEEN KUMAR, B.DEVADAS,
DODDA PRASAD
ADVOCATES, KOTHAGUDEM
Cell: 9949879262

CHANGE OF NAME

I, **SHAIK TAJU** (Old Name) S/o. SHAIK BASHEER AHAMAD, R/o. D.No.18-18-145/E, Chinna Bazar, Guntur - 522003, Guntur District, Andhra Pradesh, have changed my name to **SHAIK TAJUDDIN.** Hereafter my name is known as **SHAIK TAJUDDIN.**

CHANGE OF NAME

I, **SHAMIMUNNISA** (Old Name) W/o. MAHABOOB SHARIFF, R/o. D.No.17-8-78, Anandapet 5th Lane, Main Road, Guntur - 522003, Guntur District, Andhra Pradesh, have changed my name to **SHARIFA SHAMIUNNISA.** Hereafter my name is known as **SHARIFA SHAMIUNNISA.**

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన శ్రీమతి వెలగపూడి హైమావతి, W/o. శేషు కుమార్, యాగంటిహిల్స్ అపార్ట్‌మెంటు, కృష్ణనగర్, గుంటూరు వారి సూచనలమేరకు యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థియందు య.1.00సెంట్లులో తనకుగల 1/4వ వంతు అనగా య.0.25 సెంట్లు భూమి కలదని సదరు ఆస్తి ఆమె తండ్రిగారైన లేటు కంతేటి సాంబశివరావు మరియు యద్దూరి వీర హనుమంతరావు, శ్రీమతి గుత్తా శ్రావణి మరియు శ్రీమతి గుత్తా సౌజన్య గారలు కలసి ది.31-10-2011వ తేదీన చిన కాకాని గ్రామ కాపురస్తులు దుంపల చంద్రశేఖరరావుగారి వలన విక్రయం పొంది మంగళగిరి సబ్.రిజిస్ట్రారువారి ఆఫీసు నందు దస్తావేజు నెం.8980/2011రుగా రిజిష్టరు పొంది తదుపరి మాక్లయింటు యొక్క తండ్రిగారైన కంతేటి సాంబశివరావుగారు వారి జీవిత కాలంలో ది.06-08-2012న ఒక రిజిష్టరు వీలునామా వ్రాసి తాడికొండ సబ్. రిజిస్ట్రారువారి నందు నెం.44/బి33/2012రు గా రిజిష్టరుచేసి ఆపై సదరు వీలునామా వారియొక్క చిట్టచివరి వీలునామాగా వుంచి ది.13-08-2014 మరణించిన పిమ్మట వీలునామాలోని అంశముల ప్రకారం బి-షెడ్యూలు దాఖలా ఆస్తులు మాక్లయింటుకు పూర్తి హక్కులు చెందినవని అందు 9వ ఐయిటం ఆస్తి పైతెలిపిన య.1.00 సెంట్లలో 1/4 వంతు అనగా 0.25సెంట్లు భూమి మాక్లయింటుకు మాత్రమే చెందినదని తెలియజేస్తూ ఆవిధముగా తన తండ్రి తరపున తాను, మిగిలిన హక్కుదారులు అయినటువంటి శ్రీ యద్దూరి వీర హనుమంతరావు, శ్రీమతి గుత్తా శ్రావణి మరియు శ్రీమతి గుత్తా సౌజన్య అందరికీ తలా 1/4వ వంతు హక్కులు కలవని తెలియజేస్తూ ఈ ప్రకటన ఇవ్వటమైనది.

షెడ్యూలు: గుంటూరు డి॥, మంగళగిరి సబ్.డి॥, మంగళగిరి మున్సిపల్ ఏరియాలో చేరిన మంగళగిరి గ్రామం తాలూకు డి.నెం.14, య.12.02సెంట్లలో య.1-00సెంట్లు భూమికి హద్దులు. తూర్పు: గండికోట రామేశ్వరరావుగారి భూమి హద్దు, దక్షిణం: అ.40లు వెడల్పుగల రోడ్డు కొంత వేజండ్ల శేషగిరిరావు భూమి కొంత,అ.40 వెడల్పు గల రోడ్డు కొంత, ఉదావారి స్థలం కొంత హద్దు, పడమర:జొన్నాదుల సాంబశివరావుగారి భూమి హద్దు, ఉత్తరం: తమ్మిశెట్టి రామలింగేశ్వరరావుగారి భూమిహద్దు. పై హద్దులమధ్య య.1.00సెంట్లలో మాక్లయింటుకు గల 1/4 వంతు అనగా య.0.25సెంట్లు భూమి.

C. NARENDRA BABU, Advocate,
D.No.3-28-41/10,Opp.Narayana Junior College, 5th Line, Brundavan Gardens, Guntur.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ట్రిపుల్ ఐటీకి ఐదుగురు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-శావల్యాపురం : రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రవేశాలకు మండలంలోని నాలుగు జడ్పీ పాఠశాలలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో మద్దిగుంట సాంబశివరావు గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన వేల్పూరు జడ్పీ పాఠశాలకు చెందిన పల్లపాటి నాగసాహితియాదవ్, తాళ్ళూరి శుభాకర్, శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన సూరే ప్రేమ్ సాగర్, కంచర్ల మీరా జాస్మిన్, మతుకుమల్లి జడ్పీ పాఠశాలకు చెందిన కాల్వ చంటి ట్రిపుల్ ఐటీలో ప్రవేశానికి అర్హత సాధించారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్లు పల్లపాటి శ్రీనివాసరావు, ముట్లూరి ప్రసాద్, తిరుమలశెట్టి లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయులు షేక్ మాబు సుబాని, విజయలక్ష్మి, కృష్ణతులసి తదితరులు అభినందించారు.

వేలంపాట ద్వారా రూ.10 లక్షల ఆదాయం

విశాలాంధ్ర-దుర్గి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడిగొప్పల శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి దేవస్థానం వద్ద ఐస్, ఐస్ క్రీములు అమ్ముకునే హక్కును దుర్గి మండలం ఓబులేశునిపల్లెకు చెందిన కోట రామారావు రూ.10.07 లక్షల హెచ్చుపాట పాడి హక్కు పొందినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఆలయ ముఖ మండపంలో గురువారం ఒక సంవత్సరం పాటు(15-7-2023 నుంచి 14-7-2024) వరకు ఐస్, ఐస్ క్రీములు అమ్ముకునే హక్కునకు పేటసన్నేగండ్ల గ్రూప్ దేవాలయాల కార్యనిర్వాహణాధికారి బి.సైదమ్మభాయ్ ఆధ్వర్యంలో సీల్డ్ టెండర్, బహిరంగ పాటలు నిర్వహించారు. పాటలో పాల్గొనేందుకు నలుగురు పాటదారులు ఒకొక్కరు రూ.1 లక్ష డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొన్నారు. ఆలయ అధికారి నరసింహబాబు మొదటగా దేవస్థానం పేరున పాట ప్రారంభించారు. పోటాపోటీగా కొనసాగగా బహిరంగ పాటలో లక్ష్మీ నరసింహ ప్రొవిజన్ ఫ్రూట్ నిర్వహకులు కోట రామారావు అందరి కంటే హెచ్చుపాట పాడి హక్కు దక్కించుకున్నారు. గత సంవత్సరం పాట కన్నా ఈ సంవత్సరం పాట ద్వారా రూ.3.13 లక్షల ఆదాయం పెరిగిందని ఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అమర్‌నాథ్, సుమారు 20 మంది పాటదారులు పాల్గొన్నారు.

ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-నాదెండ్ల : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన గుంటూరు-కర్నూలు రహదారిపై మండలంలోని సాతులూరు పెట్రోల్ బంకు సమీపంలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం రబ్బిచర్ల మండలం వడ్లమూడివారిపాలెంకు చెందిన గుర్తుతెలియని ఇరువురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వస్తుండగా అదే సమయంలో అటుగా వస్తున్న కారువేగంగా వచ్చి ఢీ కొట్టడంతో సుమారు 27 సంవత్సరాలు యువకుడు అక్కడకక్కడే మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న రెండో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది గాయపడ్డ యువకుని చికిత్స కోసం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతల-మాచర్ల మార్గ మధ్యలో గురువారం ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. కుటుంబుల సమాచారం ప్రకారం ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెంకు చెందిన జి. గోవిందు నాయర్ (35) ఏడాది కాలంగా రెంటచింతల ఏడుమంగళవాగు సమీపంలో నివాసం ఉంటున్నాడు గురువారం ఉదయం 7.30 సమయంలో పాలువాయి జంక్షన్ వైపు ద్విచక్రవాహనం పై వెళ్లాడు. గోలి వాగు వంతెనపై వేగంగా వెళ్ళి బోర్డును ఢీకొట్టాడు. కింద పడటంతో క్షణాలలో మృతిచెందాడు. వెంటనే తల్లి మరాణి ఇతర బంధువలు స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్లారు. అంత్యక్రియలు నిర్వహించారు. గోవిందునాయకు ఇద్దరు పిల్లలను సంతానం కల్గిఉన్నాడు. ఘటనపై ఫిర్యాదు చేయకపోవటంతో కేసు నమోదు చేయలేదని ఎస్సై సమీర్ భాషా వెల్లడించారు.

ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-మాచర్ల: ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ రెండవ విడత అడ్మిషన్లకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరనున్నట్టు పల్నాడు జిల్లా కన్వీనర్ మాచర్ల ఆర్.ఐ.టీ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.ఎస్.వి ప్రసాద్ బాబు తెలిపారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ దరఖాస్తులకు ఈనెల 31 తో గడువు ముగుస్తుందన్నారు. దరఖాస్తులకు ఐటిఐ.ఎపి.జిఓవి.ఇన్ వెబ్సైట్ ను అందుబాటులో ఉంచినట్టు ఆయన పేర్కొన్నారు. అన్ని ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆగస్టు 1వ తేదీన తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో ధ్రువీకరణ కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉంటుందన్నారు. అనంతరం 3,4 వ తేదీలలో కౌన్సిలింగ్ జరుగుతుందని ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రైతులకు వరి విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర - నకరికల్లు : మండలంలోని గుండ్లపల్లి, నర్సింగపాడు గ్రామాలలో గురువారం వ్యవసాయశాఖ అధికారులు రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం డిడిఏ ఎం.శివకుమారి మాట్లాడుతూ గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా 50 శాతం రాయితీపై బిపిటి-5204 వరి విత్తనాలను ఒక్కో రైతుకు 30 కేజీల చొప్పున 25 మందికి అందజేశామన్నారు. వరి విత్తనాలకు విత్తశుద్ధి చేయడం, నారుమడి యాజమాన్యం గురించి ప్రయోగాత్మకంగా రైతులకు వివరించారు. వరిలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు,, విత్తనాల ఏర్పాటు గురించి తెలియజేశారు. జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా కందిపంట పెంపు పై రైతులకు నూరుశాతం రాయితీపై కంది విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రవీణ్, జిల్లా డాట్ సెంటర్ ప్రధాన సమన్వయకర్త వరప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దేవదాసు, వ్యవసాయ సహాయకులు ప్రసన్నకుమార్, సంధ్యారాణి, మహ్మద్ జాన్ అహ్మద్, రైతులు పాల్గొన్నారు.

పేద వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి శ్రీసత్యసాయి మందిరంలో గురువారం గ్రామా నికి చెందిన పప్పూరి చంద్రమౌళి పేద వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ప్రతి గురువారం మందిరంలో జరిగే జాతీయ నారాయణ సేవ అన్నదాన కార్యక్రమం పురస్కరించుకుని ఈ కార్యక్రమం తలపెట్టారు. తొలుత మందిరంలో ఓంకారం, సుప్రభాతం, నగర సంకీర్తన, భజనా కార్యక్రమాలు చేపట్టి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలుచూరి సుబ్బారావు, చీదెళ్ళ రత్తయ్య, బచ్చు క్రిష్ణమూర్తి, పలుచూరి పద్మావతి, పలుచూరి కుమారి తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగొప్పల, ముటుకూరు-2 సచివాలయ పరిధిలోని వలంటీర్లు గురువారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వలంటీర్లపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వలంటీర్ మూడవ వత్తు హరిలాల్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల్లో కూడా సినిమాలో మాదిరిగా స్క్రిప్టు చదవడం, వలంటీర్లపైన ఎవరో ఇచ్చినటువంటి స్క్రిప్టు చదివి మా మనోభావాలను దెబ్బతీశారు. ఇప్పటికైనా గ్రౌండ్ రియాల్టీ తెలుసుకొని వలంటీర్లు అందరికీ బేషరతుగా పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి చేసిందేమిలేదు..

విశాలాంధ్ర-నూజెండ్ల : దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు అండగా నిలవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి చేసిందేమీ లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూజెండ్ల, బొల్లాపల్లి మండలాలలో కంది సాగు చేసిన రైతులు ఏం పాపం చేశారని బీమా ఇవ్వకుండా రైతులకు పంగనామాలు పెట్టారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. నూజెండ్ల మండలంలో సుమారు 4400 ఎకరాలు, బొల్లాపల్లి మండలంలో 1800 ఎకరాలు వివిధ గ్రామాల్లో రైతులు కంది పంటను సాగు చేశారని, ప్రకృతి విపత్తు వల్ల అంతు పట్టని వైరస్ వచ్చి పంట పూర్తిగా దెబ్బతినిపోయిందని అన్నారు. కొన్ని గ్రామాలకు వ్యవసాయ అధికారులు సైంటిస్టులు వచ్చి పంటను పరిశీలించి కొన్ని మందుల్ని సూచించారని, రైతులు ఆ మందులు వాడిన ఎటువంటి ప్రయోజనం లేకపోగా అదనపు ఖర్చులు పెరిగాయన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో నష్టపోయిన కంది రైతులకు బీమా సౌకర్యాన్ని కల్పించిందని, నూజెండ్ల, బొల్లాపల్లి మండలంలో ఒక్క ఎకరాకు కూడా బీమా ఇవ్వకపోవడంతో వ్యవసాయ అధికారిని ప్రశ్నించగా బయోమెట్రిక్ ద్వారానే ఈక్రాప్ బుక్ అవుతుందని అదంతా ఆన్‌లైన్ అని ప్రత్యేకంగా బుక్ చేసేది ఏమీ లేదని చేతులెత్తేయడం జరిగిందన్నారు. ప్రకృతి విపత్తులు, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులతో రైతుల జీవితాలతో చెలగాటమాడుతుంటే, అధికారులు ఏ రైతు ఏ పంట సాగు చేస్తున్నారని తెలుసుకోలేనంత పని ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వీరి నిర్లక్ష్యం వల్ల 6000 ఎకరాల రైతులకు పంట నష్టం అందకుండా పోయిందని, ఎవరైతే బాధ్యులు ఉన్నారో వారి మీద విచారణ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, పొట్లూరు వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు సత్వరం పూర్తి చేయాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: జిల్లాలో జగనన్న కాలనీల గృహ నిర్మాణాలను అర్బన్ పరిధిలో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు గురువారం గృహ నిర్మాణ పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆప్షన్ 2 ద్వారా ఇళ్ళ నిర్మాణాల పనులు జరుగుతున్న తీరు, ఆప్షన్ 3 ద్వారా ఇళ్ళ నిర్మాణాలు జరుగు తున్న విధానాలను అడిగి తెలుసు కున్నారు. ఎక్కడ ఇబ్బందులు ఉన్నా, సంభందిత శాఖల అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆదేశించారు. అర్బన్ పరిధిలో జగనన్న కాలనీలు, గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న పేదలందరికీ ఇళ్లు నిర్మాణాలు, బ్యాంకు ఖాతాలు, పూర్తి చేసిన ఇళ్ళు, మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్తు, మరుగు దొడ్లు, రహదార్లు వేయడం వల్ల నష్టపోతున్న లబ్దిదారులను గుర్తించి వారికి, ప్రత్యామ్నాయ స్థలాలను ఇవ్వడం, బాధితులకు నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని, వారి వివరాలను నివేదిక రూపంలో కలెక్టరేట్ పంపాలని ఆదేశించారు. జిల్లాలో జగనన్న కాలనీలకు ముందు ఆర్చీల నిర్మాణ పనులకు ప్రభుత్వం కేటాయించిన నిధులను వినియోగించుకొని, సకాలంలో పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు నేరుగా పేదవారికి..

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని సిరిగిరిపాడు 1, కండ్లకుంట గ్రామాల సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. మొత్తం రెండు సచివాలయాల్లో 300 అర్జీలు దాఖలు అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ చింతా శివరామయ్య హాజరై మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకుని పేదవారికి అండగా నిలబడిందన్నారు. ఇంకా గ్రామాలలో అర్హులై ఉండి లబ్ధి పొందని వారికి జగనన్న సురక్ష ఉపయోగపడుతుందని తద్వారా అర్హులైన వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకటరెడ్డి, ఎంపీడీవో ప్రసాదరావు, ఈడబోయిన వెంకయ్య, పంచాయతీ సెక్రటరీ మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ సదస్సుకు తరలివెళ్లిన ముస్లిం సోదరులు

విశాలాంధ్ర-పెదకూరపాడు : పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరుగుతున్న ముస్లిం మైనారిటీ సదస్సుకు గురువారం తరలివెళ్లినట్లు షేక్ అజముల తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల్ల రమేష్ జెండా ఊపి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ సూచనల మేరకు పెదకూరపాడు మండలం నుంచి తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ నాయకులు సదస్సుకు తరలివెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మిలిటరీ మౌలాలి, రఫీ, దిలీప్, ఎస్‌కే మస్తాన్ షరీఫ్, మస్తాన్, అలీ, జాన్ బాషా, కరిముల్లా తదితరులు నరసరావుపేట తరలివెళ్ళినట్లు రమేష్ తెలిపారు. కొమ్మాలపాటి యువసేన నాయకులు మెక్కిన సాగరు, సుభాని పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం అభినందనీయం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెదకూరపాడు కాకతీయ హైస్కూల్ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో పెదకూరపాడు మండలంలో 587 మార్కులతో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలచి, ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన శ్రీ కాకతీయ హైస్కూల్ విద్యార్థిని చిరంజీవి అవ్వారి జ్ఞానశ్రీ కి కాకతీయ విద్యాసంస్థల చైర్మన శీలమనేని ఇంద్ర లలిత బాబు సాంబశివరావు, ప్రిన్సిపాల్ అశోక్, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మాజీ సర్పంచ్ అత్తిమల రమేష్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బి రామ్ గోపాల్ రావు, రైతు నాయకులు భాష ఆంజనేయులు, మాజీ ఎంపీపీ గొల్ల బాబురావు తదితరులు అభినందనలు తెలిపారు.

సంక్షేమం అందని వారు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని లింగంగుంట్ల ముసాపురం గ్రామాలలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసీపీ నాయకులు ఈద సాంబి రెడ్డి, మండల కన్వీనర్ షరీఫ్, సచివాలయ కన్వీనర్ అనిల్ పాల్గొని ప్రసంగించారు. జగనన్న సురక్ష ద్వారా సంక్షేమం అందనివారు వినతి రూపంలో దరఖాస్తు చేసుకోవాలని సమస్యను అప్పటికప్పుడే పరిశీలించి అర్హులకు సంక్షేమం అందేలా అధికారులు పనిచేస్తారని ఎంపీపీ మీరయ్య అన్నారు. అనంతరం కౌలు కార్డులు ద్రవపత్రాలు ప్రత్యామ్నాయ పంటలకు కందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

దగ్గుబాటి పురంధేశ్వరి బాధ్యతలు

విశాలాంధ్ర-వినుకొండ: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి గురువారం విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ నుంచి గురువారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి విజయవాడలోని రాష్ట్ర పార్టీ కార్యాలయానికి భారీ ఊరేగింపుగా చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్ ఆధ్వర్యంలో 9 వాహనాల్లో నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైయస్సార్‌సీపి ప్రభుత్వం పై ఘాటైన విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, మాజీ ముఖ్యమంత్రి భారతీయ జనతా పార్టీ నాయకులు ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు

విశాలాంధ్ర-బెల్లంకొండ: మండలంలోని మన్నయపాలెంలో రెండు రోజులుగా ప్రభుత్వ భూమిలో అక్రమం మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ప్రజల అవసరాలను ఆదాయ వనరులుగా ఎంచుకున్న కొంతమంది దళారులు ఎలాంటి మైనింగ్ బిల్లులు, ప్రభుత్వ అనుమతులు లేకుండా స్థానికంగా ఉన్న అధికారులతో చేతులు కలిపి ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులైన చెరువులు, కుంటలు, కొండలు లాంటి ప్రదేశాలను మట్టి బకాసురులు వాళ్ళ పూర్వీకులు ఆస్తి లాగా భావించి తమ ఇష్టారాజ్యంగా అక్రమ మట్టి తవ్వకాలు జరిపి ట్రాక్టర్ ట్రక్కు మట్టి రూ.700 నుండి 750 రూపాయల వరకు అమ్మకాలు జరిపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందించేందుకు, ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకునేందుకు అన్ని శాఖల అధికారులను ప్రభుత్వం నియమించింది. అయినప్పటికీ పగలు రాత్రి తేడా లేకుండా అధికారుల కళ్ళ ఎదుటే త్రవ్వకాలు జరుపుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. మట్టి బకాసురుల అందించే కాసులకు అధికారులు పుచ్చుకోవటంవలనే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. మండలంలోని మాచాయ పాలెం, చంద్రాజుపాలెం, పాపాయిపాలెం మరికొన్ని గ్రామాల్లో నిత్యం ఏదో ఒకచోట అక్రమటి తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇలాంటి అక్రమార్కులపై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



విశాలాంధ్ర-వినుకొండ: బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం వినుకొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పి.వెంకయ్య (డి.ఇ)ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించినట్లు ట్రస్ట్ చైర్మన్ బి.వి.నాగేశ్వరరావు తెలిపారు. గతంలో వినుకొండ పట్టణంలో ఉన్న 12వ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మంచినీటి సమస్యని డి.ఇ వెంకయ్య పరిష్కరించారు. రెండు సంవత్సరాలు నిరంతరాయంగా వాటర్ ట్యాంకర్ తో పాఠశాలకి నీటి సరఫరా చేసి విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడకుండా చూశారు. అందుకు వారికి హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు. 12వ వార్డు పాఠశాలలో బోరు ఎండిపోయిన సందర్భంగా ఆ పాఠశాలకు మంచినీ కుళాయి శాంక్షన్ చేయడమే కాకుండా దానికి సంబంధించిన పనులు కూడా చేపట్టినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. .ఇటీవల తొలి ఏకాదశి మరియు బక్రీద్ పండుగ సందర్భంగా భక్తులకు భారీ ఏర్పాట్లు చాలా చక్కగా నిర్వహించి , వేలమంది ప్రజలు కొండమీద ఉన్న రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందదానికి కృషి చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. కమిషనర్ ని ప్రభుత్వ పాఠశాలల్లో నీటి వసతి లేకుండా ఇబ్బంది పడుతున్న పాఠశాలలకు తక్షణమే నీటి సౌకర్యం కలుగజేయాలని ప్రధానంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గంగవరపు వెంకాయమ్మ 19వ వార్డు కౌన్సిలర్ శ్రీ ఎం.ఎస్.కె భాషా మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు ఆర్ఐ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సీడ్ సంక్షేమ పథకం ద్వారా నిధులను విడుదల చేయాలి

విశాలాంధ్ర-రెంటచింతల: కేంద్ర ప్రభుత్వం సంచారజాతుల ఆర్థిక అభివృద్ధి కోసం సీడ్ పథకం ద్వారా వెంటనే నిధులు విడుదల చేయాలని అఖిల భారత సంచార జాతుల అభివృద్ధి మండలి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు అన్నపురెడ్డి సాంబశివరావు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న సంచార జాతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం డిఎన్టి డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ నేటికీ ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎన్టి బోర్డు ద్వారా సంచార జాతుల ఆర్థిక అభివృద్ధి కోసం సీడ్ పథకం ఏర్పాటు చేసి ఈ సీడ్ పథకం ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి రుణాలను విడుదల చేస్తామని ప్రకటన చేయటంతో అనేకమంది సంచార జాతులు వారు ఎంతోమంది ఆశతో ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదివేల మందికి పైగా దేశవ్యాప్తంగా ఐదు లక్షల మందికి పైగా ఎంతో కష్టపడి ఆఫీసుల చుట్టూ తిరిగి అప్లికేషన్స్ సర్టిఫికెట్స్ తెచ్చుకొని దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న డిఎన్టీలు సుమారు రెండు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదు. నిరుపేద వర్గాలైనా సంచార జాతుల వారు చిన్నచిన్న వ్యాపారం చేసుకొనుటకు కేంద్ర ప్రభుత్వం సీడ్ పథకం ద్వారా నిధులను వెంటనే విడుదల చేసి సంచర జాతుల వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, డిఎన్టి పాలకమండలి బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని, డిఎన్టి బోర్డును నిర్వీర్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి వెంకటేష్, రాజు, శివ నాగేశ్వరరావు, నాని, లక్ష్మీ దుర్గ, రామ పిచ్చమ్మ, చిన్నమ్మ, ఆదిలక్ష్మి, చిన్న అంజమ్మ, భారతి, ధనలక్ష్మి, మల్లికార్జున,శిరీష,సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

నేడే పులుపుల వెంకట శివయ్య వర్ధంతి సభ

విశాలాంధ్ర-వినుకొండ: స్వాతంత్ర సమర యోధులు, భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, కీర్తిశేషులు పులుపుల వెంకట శివయ్య. 47వ వర్ధంతి సభ ఈనెల 14వ తేదీ సీపీఐ కార్యాలయంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు సీపీఐ నియోజకవర్గ, పట్టణ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా కమిటీ బాధ్యులు మాట్లాడుతూ పులుపుల వర్ధంతి సభకు. పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ హాజరు కానున్నారని తెలిపారు. పులుపుల వెంకట శివయ్య శిష్యరికంలో ఎంతోమంది కమ్యూనిస్టు ఉద్యమ నేతలుగా తయారై ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని వారన్నారు. అదే స్ఫూర్తితో వినుకొండ ప్రాంతంలో సీపీఐ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నదన్నారు. ఆనాడు పులుపుల కమ్యూనిస్టు పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా, ఆంధ్ర రాష్ట్ర ఆర్గనైజర్‌గా పనిచేశారన్నారు. అనంతరం వినుకొండ ప్రాంత ప్రజలకు చేరువై. అప్పటి వినుకొండ పంచాయతీ కాలంలో 1952 నుండి రెండు పర్యాయాలు సర్పంచిగా గెలుపొంది ప్రజలకు మెరుగైన సేవలందించారన్నారు. 1952. 62. ఎన్నికలలో వినుకొండ నియోజకవర్గం నుండి రెండు మార్లు శాసన సభ్యునిగా ఎన్నికై వినకొండ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. సాదాసీదాగా సాధారణ వ్యక్తిగా ప్రజల్లో మమేకమై వినుకొండ ప్రాంత ప్రజల్లో మమేకమయ్యారన్నారు. నాటినుండి నేటి వరకు ఇతర రాజకీయ పార్టీల నాయకుల కూడా ఆయా సభల్లో శివయ్య పోరాట స్ఫూర్తిని మాట్లాడుతూ ఉంటారు. పులుపుల ఆదర్శ ప్రజాప్రతినిధిగా అభ్యుదయ రచయితగా పేరు పొందిన ఈయన 1910న నవంబర్ 14 తేదీన జన్మించారు. పులుపుల ప్రాథమిక విద్యాభ్యాసం చేసే సమయంలో ప్రముఖ కవి గుర్రం జాషువా శివయ్యకు గురువుగా ఉన్నారు. పల్నాటి సీమపై పులుపుల శివయ్య వ్రాసిన పలనాడు వెలలేని మాగాణిరా అంటూ ఆయన రాసిన గేయం అప్పట్లో ఎంతో ప్రజాదరణ పొందింది. శ్రామికుల కార్మికుల హక్కుల సాధన కోసం నిర్వి రామ కృషిచేసిన కమ్యూనిస్టు యోధుడు శివయ్య అన్నారు. ఆయన బాటలో నేటి సమాజం సమ సమాజ నిర్మాణ కోసం అదే స్ఫూర్తితో ముందు సాగినప్పుడే పులుపులకు మనమిచ్చే అసలైన నివాళులని వారన్నారు. ఈనెల 14వ తేదీ శివయ్య భవన్లో జరిగే పులుపుల వర్ధంతి సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. శివయ్య, రష్యా పార్టీ ఆహ్వానం మేరకు ఆనాడు రష్యా వెళ్లిన సమయంలో ఆయన అక్కడ మృతి చెందడం జరిగింది. ఆయన జ్ఞాపకార్థం వినుకొండ ప్రధాన సెంటర్లో స్థూపం నిర్మించారు.

ఐటీఐ ప్రవేశాలకు రెండో విడత దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-మాచర్ల : ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ రెండవ విడత అడ్మిషన్లకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరనున్నట్టు పల్నాడు జిల్లా కన్వీనర్ మాచర్ల ఆర్.ఐ.టి కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ఎస్‌వీ ప్రసాద్‌బాబు తెలిపారు. రెండవ విడత దరఖాస్తులకు ఈ నెల 31తో గడువు ముగుస్తుందని, దరఖాస్తులకు ఐటిఐ. ఎపి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌ను అందుబాటులో ఉంచినట్టు ఆయన పేర్కొన్నారు. అన్ని ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆగస్టు 1వ తేదీన తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో ధ్రువీకరణ కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉంటుందన్నారు. అనంతరం 3,4 వ తేదీలలో కౌన్సిలింగ్ జరుగుతుందని, ఈ అవకాశాన్ని అర్హత కలిగిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన జ్ఞానశ్రీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెదకూరపాడు కాకతీయ హైస్కూల్ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో పెదకూరపాడు మండలంలో 587 మార్కులతో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా నిలచి, నేడు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన శ్రీ కాకతీయ హైస్కూల్ విద్యార్థిని చిరంజీవి అవ్వారి జ్ఞాన శ్రీకి కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ శీలమనేని ఇంద్ర లలిత బాబు, ప్రిన్సిపాల్ అశోకు, పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మాజీ సర్పంచ్ అత్తిమల రమేష్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామ్ గోపాలరావు, రైతు నాయకులు భాష, ఆంజనేయులు, ఎక్స్ ఎంపీపీ గొల్ల బాబురావు తదితరులు జ్ఞానేశ్వరికి అభినందనలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : జగనన్న సురక్ష కార్యక్ర మంలో అర్హులం దరికి సంక్షేమ పథకాలు అందిస్తు న్నట్లు మాచర్ల ఎంపీడీఓ కోటేశ్వరరావు అన్నారు. గురువారం మాచర్ల మండలంలోని కొత్తూరు గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు ప్రజల వద్దకు వెళ్ళి పారదర్శకంగా సంక్షేమ పథకాలు, ధృవీకరణ పత్రాలను అందిస్తున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల డిప్యూటీ తహసిల్దార్ వాణి, ఎంఈఓ వేముల నాగయ్య, పంచాయితీరాజ్ ఏఈ సురేంద్ర, గ్రామ సర్పంచ్ మద్దిగపు అచ్చిరెడ్డి, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ బాబు నాయక్, మండల హార్టికల్చర్ అధికారి సురేష్, శిశు సంక్షేమ అధికారిణి లీలావతి, ఎంపీటీసీ మంగ్యాబాయి, పంచాయితీ కార్యదర్శి షర్మిల, మహాత్మగాంధీ జాతీయ ఉపాధీ హామి పథకం ఏపీఓ నాగ శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఐఐఐటీలో స్థానం సాధించిన ఉదయలక్ష్మి

విశాలాంధ్ర-తాడేపల్లి : వడ్డేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో 2022-23 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని జిల్లాలో రెండవ స్థానం సాధించిన విద్యార్థిని ఎ.ఉదయ నాగలక్ష్మికి నూజివీడు ఐఐటిలో సీటు లభించడంతో గురువారం వడ్డేశ్వరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. సుబ్బారావు, ఉపాధ్యాయులు జోజప్ప, రామచంద్రరావు, సుందరరాజు, బుచ్చిబాబు, రామచంద్రారెడ్డి, డి.వి. రమణ ఆ విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు. పదవ తరగతిలో 588 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిందని, ఇప్పుడు ఐఐటిలో అవకాశం లభించిందని వారు తెలిపారు.

ట్రిపుల్ ఐటీకి 75 త్యాళ్ళూరు విద్యార్థి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అన్నపురెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం గురువారం విడుదల చేసిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు ఎంపికైనట్లు హెచ్‌ఎం శీనువాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంచి మార్కులు సాధించి ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు ఎంపికైన ప్రవీణ్ కుమార్ రెడ్డిని ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, పీసీ చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, వజ్రాల వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గంగాధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పరిశుద్ధ కుమారి, ఎంపీటీసీ అల్లం భవాని తదితరులు అభినందించారు.

దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం సంక్రాంతిపాడు గ్రామానికి చెందిన **బత్తుల పోలురాజుకు** చెందిన **సర్వే నెం.394** నుదురుపాడు గ్రామ పరిధిలో గల ఎకరా **2.16సెంట్లు** భూమికి సంబంధించిన **1085/1983** దస్తావేజులు పోయినవి. ఈ నెల **3-7-2023వ** తేదిన నాదెండ్లలో గల చైతన్య గోదావరి బ్యాంకు పరిధిలో పోయినవి తమ దస్తా వేజులు దొరికిన వారు దయచేసి మా అడ్రస్‌కు తెలియజేయుగలరు.

బత్తుల పోలురాజు
ఇంటి నెం-4-40, బొడ్డురాయి వద్ద,
సంక్రాంతిపాడు గ్రామం,
ఫోన్ నెం: 9959147390, 7732061949.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన AADHAR Housing Finance Ltd., గుంటూరు బ్రాంచ్ వారి సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి 1) చల్లా వీర వెంకటేశ్వరరావు, 2)చల్లా మల్లమ్మ, 3) చల్లా రాజు మరియు 4) బత్తుల వెంకటేశ్వరమ్మ గార్లు ది.21-04-2023న చేసుకున్న భాగపంపిణీ దస్త్రావేజు నెం.2122/2023 మాచర్ల రీత్యా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి చల్లా వీర వెంకటేశ్వరరావు గారికి సంక్రమించియున్నది. సదరు చల్లా వీర వెంకటేశ్వరరావు గారు అట్టి ఆస్తికి చెందిన లింకు దస్త్రావేజు అయిన విక్రయ దస్త్రావేజు నెం.248/1966 యస్.ఆర్.ఓ.మాచర్ల గల డాక్యుమెంటు పోయినదని దొరకలేదని తెలిపియున్నారు. కావున ఎవరికైనా పోయిన దస్త్రావేజుపై గాని, షెడ్యూలు ఆస్తిపై గాని, మంజూరుచేసిన ఋణంపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరి టీలు, హక్కులు వగైరాలు వున్నచో 7 రోజుల లోపు వ్రాతపూర్వ కంగా ఈక్రింది అడ్రెస్‌కు తెలియజేయ వలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచిఆస్తిగా భావించి లోను మంజూరు చేయబడునని మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు వగైరాలు నాక్లయింటు హక్కులను బైండు చేయజాలవు.

షెడ్యూలు: పల్నాడు డి॥, మాచర్ల సబ్.డి॥ & మున్సిపాలిటీ, 12వ బ్లాకులోగల మాచర్ల డి.నెం.1022లో డోర్.నెం.12-2-338 అసిస్మెంట్ నెం.1022002956లో చ.గ.145లు ఖాళీ నివేశనా స్థలమునకు హద్దులు. తూర్పు: బజారు, అ.16లు, దక్షిణం: ఉప్పుతోళ్ళ వెంకటేశ్వర్లు తాలూకు స్థలము, అ.81-6లు, పడమర: క్వారీ,అ.16లు, ఉత్తరం: బత్తుల వెంకటేశ్వర్లు తాలూకు లోగిలి, అ.81-6లు.

K.N.M. KISHORE, Advocate
3/2 Brundavan Gardens, Guntur. Cell :98485 70106.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన Piramal Capital & Housing Finance Ltd., Guntur వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదిఏమనగా, నాక్లయింటు వద్దకు గుంటూరుజిల్లా, ప్రస్తుతం పల్నాడుజిల్లా, నరసరావుపేట టౌను, డోర్.నెం.12-17-23/9 కాపురస్తురాలు సూరవరపు తిరపతి రెడ్డిగారి భార్య మస్తానమ్మ గారు ది.05-11-2019న దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయ ద.నెం.7596/2019 యస్.ఆర్.ఓ. వినుకొండ ద్వారా గాదె సుధారాణి గారి వద్ద నుండి విక్రయం పొందియున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులు అయిన విక్రయ ద.నెం.481/2017, 2450/2015, 77/2013 మరియు 2173/2004 యస్.ఆర్.ఓ. వినుకొండ గల దస్తావేజులు పోయినవని, దొరక లేదని చెప్పి నాక్లయింటును ఋణము కొరకు సంప్రదించి యున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపైగానీ, పోయిన దస్తావేజులపై గానీ, మంజూరు చేయుఋణముపైగానీ ఎవరి కైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 10రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియ జేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయుబడును మరియు గడువు అనంత రమువచ్చు ఆక్షేపణలు,వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:గుంటూరు డి॥, నర్సరావుపేట రి.డి॥, వినుకొండ సబ్.డి॥, వినుకొండ మునిసిపాలిటీ, వినుకొండ గ్రామ డి.నెం. 412/1-ఎరు య.2-77ట్లులో డోర్.నెం.31-167రుకు సమీపమున ప్లాటు.నెం.8రు దాఖలా య.0-03ట్లులో చ.గ.72-6లు స్థలము, అందున్న డోర్ నెంబరు రాని సిమెంటు రేకుల కప్పు గల ఇంటికి హద్దులు:తూర్పు:25లింకులు వెడల్పుగలబజారు స్థలముకొలత అ.13-9లు,దక్షిణం:ప్లాటు నెం.7రు వాసిరెంకు నాగేశ్వరరావు వగైరాల స్థలముకొలత,అ.47-6లు,పడమర: అ.8లు వెడల్పు గల బజారు స్థలముకొలత అ.13-9లు, ఉత్తరం:ప్లాటు నెం.8రు దాఖలా యర్రంశెట్టి అనంతలక్ష్మి స్థలము కొలత అ.47-6లు.

M/s.Kotamraju Law Associates,
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road,
Chuttugunta, Guntur. Cell :9490343123

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

విశాలాంధ్ర-అద్దంకి : అభివృద్ధి, సంక్షేమమే జగనన్న సురక్ష పథకం లక్ష్యమని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో గడప గడపలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గురువారం మండలంలోని నాగులపాడులో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. గతంలో ఏ సర్టిఫికెట్ కావాలన్నా అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగేవారని నేడు సీఎం చేపట్టిన జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు మన ఇంటివద్దకే అందిస్తారన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అద్దంకి ; రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో గురువారం రోటరీ క్లబ్ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ కార్యాలయంలో అద్దంకికి చెందిన విద్యార్థిని బత్తుల శ్రావణికి రూ.4వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారు మాట్లాడుతూ బాలికల విద్యను ప్రోత్సహించడం రోటరీ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ, కార్యదర్శి చప్పిడి వీరయ్య, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి ప్రతిష్ఠా మహోత్సవం

విశాలాంధ్ర-పర్చూరు: శ్రీఅభ యాంజనేయ స్వామివారి దేవస్థానం 41 రోజుల ప్రతిష్ఠా మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. భక్తులు అధికంగా స్వామివారి ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అసౌకర్యము కల గకుండా కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. అన్నదానం నిర్వహించారు.

దశదిన కర్మకు హాజరైన కృష్ణచైతన్య

విశాలాంధ్ర-అద్దంకి ; మండలంలోని తిమ్మాయపాలెం మాజీ సర్పంచ్ తోకల వెంకటే శ్వర్లు దశదిన కర్మ గురువారం జరగింది. కార్యక్రమానికి నియో జకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పీఎస్‌కు సీసీ కెమేరాల బహూకరణ

విశాలాంధ్ర- వేటపాలెం : మండలంలోని రావూరిపేట గ్రామానికి చెందిన రామన్నపేట పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ దంతం వెంకట సుబ్బారావు వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు నేర పరిశోధనలో ఉపగయోగపడే సుమారు రూ.50 వేల విలువైన 5 సి.సి కెమెరాలను బహూకరించారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం ఎంతో సంతృప్తికరంగా ఉందని, ఇకపై నా సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దాతను డీఎస్పీ ప్రసాదరావు అభినందించారు. సీసీ కెమెరాలు బహూకరించదానికి రామన్నపేట-1 లో విధులు నిర్వహిస్తున్న బండారు అంబిక కృషి చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల రూరల్ సీఐ మల్లికార్జున్ రావు ఎస్. ఐ. జి సురేష్, ఆవుల అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-చీరాల : అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ట్రైనింగ్ ఇంచార్జి ఎంఎస్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఎన్ఏసి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో రెండు నెలల పాటు ఉచిత ఎలక్ట్రిషియన్ శిక్షణ ఇచ్చి ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. చీరాల పరిసర ప్రాంత ప్రజలు పూర్తి వివరాలకు 9052569098 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు అన్నారు. ఆంధ్రరత్న పురపాలక ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న బడి తోటలో పూలు, కూరగాయల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులందరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు పడే సమయంలో మొక్కలు నాటితే ఎంతో త్వరగా ఎదుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో- ఆర్డినేటర్ పవని భానుచంద్ర మూర్తి, పాఠశాల గ్రీన్ కోర్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఆరుగురు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఆరుగురు విద్యార్థులు నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారి కె.హరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజ్ఞం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన కె.హరీష్, బి.దీక్షిత, జీ.ఫణి, చింకపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన మేహజ బీన్‌బెగ్, టి.దివ్య, అలాగే నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పఠాన్ సుభాన్‌ఖాన్ ఎంపికయ్యారన్నారు. పలువురు ప్రత్యేకంగా అభినందించి జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

అక్రమార్కుల నుంచి భూమిని కాపాడండి

విశాలాంధ్ర - వేటపాలెం : ఇసుక అక్రమార్కుల నుంచి నా భూమిని కాపాడండంటూ పందిళ్ళపల్లికి చెందిన నరహరి శివకుమార్ గురువారం మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ తమ పూర్వికులు ఆస్తి తన అనుభవంలో ఉన్న భూమిని ఆక్రమించి ఇసుకను తరలిస్తున్నారని వాపోయారు. మండల పరిధిలోని పుల్లరిపాలెం పంచాయితీ సర్వే నెంబర్ 102 /6 లోని య.1.50 విస్తీర్ణం గల భూమిని ఆన్లైన్ రికార్డులలో అక్రమంగా ఇతరుల పేర్లను ఎక్కించి తన భూమి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్నారు. ఎంతో కాలం నుండి శ్రమించి మామిడి మొక్కలను పెంచుకొని ఫలసాయంలో ఉన్న మొక్కలను సైతం పెకిలించి వేస్తూ ఇసుక తరలింపు జరుగుతుందని ఆవేదన బాధను వ్యక్తం చేశారు.

అఖండ ఫౌండేషన్ చేయూత

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని కొండుబొట్లపాలెం గ్రామంలో డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న నున్న నరేంద్రకు అఖండ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందించారు. కుమారుడి వైద్య ఖర్చుల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్న తల్లితండ్రులు శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి, కుటుంబానికి అఖండ చేయూత ఇచ్చి ఔనత్యాన్ని చాటుకుంది. ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆరోగ్యం బాగాలేక 24 ఏళ్లకే డయాలసిస్ చేయించుకుంటున్న నున్న నరేంద్ర ఆరోగ్యంగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

పనితీరు మార్చుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : వైద్యాధికారులు పనితీరు మార్చుకోవాలని కలెక్టర్ రంజిత్‌బాషా హెచ్చరించారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ గర్భిణుల్లో రక్తహీనత, పోషణలోపం నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 6,920 మంది గర్భిణీలు పోషణలోపంతో బాధపడు తుంటే వైద్యులు ఏమి చేస్తున్నారన్నారు. 471 మంది గర్భిణీలకు సకాలంలో వైద్య పరీక్షలు చేయకపోవడంపై సంబంధిత వైద్య అధికారులను నిలదీశారు. మీ కుటుంబంలోని వ్యక్తులు గర్భిణులుగా ఉంటే మీరు వైద్య పరీక్షలు చేయించారా అని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల పనితీరుపై వైద్యాధికారుల పర్యవేక్షణ లోపించిందన్నారు. పరీక్షల నిర్వహణలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్న అధికారులకు షోకాజ్ నోటీస్‌లు జారీ చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ప్రజల ఆరోగ్య పరిస్థితి బాధ్యత సంబంధిత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. ప్రజలకు ఆరోగ్యం అందించడంలో వైద్యాధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాలలో వైద్యాధికారులు పరిశీలన తక్కువగా ఉండడంపై ఆరా తీశారు. సచివాలయాల పరిధిలో వైద్య పరీక్షలు పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులను గుర్తించి సకాలంలో వైద్యం అందించాలని చెప్పారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థంగా నిర్వహించాలన్నారు. సాంకేతిక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసుకొని వైద్య ఆరోగ్య శాఖలో అమలవుతున్న యాప్‌ల పనితీరుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎన్.సి.డి.సి. స్క్రీనింగ్ సర్వే వేగంగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. అండగా ఉంటా: వేగేశన

విశాలాంధ్ర - కర్లపాలెం : చెల్లెమ్మలకు అన్నగా అక్కలకు తమ్ముడిగా మీ ఇంటికి వచ్చా ఆదరించండి ఎల్లప్పుడూ మీకు అండగా ఉండి సాయంగా ఉంటానని టీడీపీ ఇంచార్జ్ వేగేశన నరేంద్రవర్మ పెదగొల్లపాలెం పంచాయతీలో గురువారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో అభ్యర్థించారు. ప్రతి ఇంటికి టీడీపీని చేరువ చేయడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమం, భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో ప్రచారంలో భాగంగా బత్తులవారిపాలెం గ్రామంలో మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందజేసి ఆశీర్వదించమని కోరారు. తొలుత తోటవారి దేవర నాగరపమ్మ దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పోటీ చేయబోతున్నానని మీ తోబుట్టువుగా భావించి పసుపు కుంకుమ ఇచ్చి మీ ఆశీస్సులు కోసం వచ్చానని ఆశీర్వదించి ఆదరిస్తారని ఆశిస్తున్నానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేసి మోసపూరిత హామీలు ఇచ్చి ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి ఇదే ఆఖరి అవకాశం అన్నట్లు పరిపాలన చేస్తున్నారన్నారు. వైసీపీకి ఓటు వేసి తప్పు చేసామనే భావన ఇప్పుడు ప్రతి ఒక్కరిలో వచ్చిందని ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన టీడీపీ భారీ విజయం అందించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి మహిళ బిడ్డల భవిష్యత్ కోసం తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు ఏపూరి భూపతిరావు, పార్టీ నాయకులు అనుబంధ విభాగ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా చీరాల అభివృద్ధి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రశాంత వాతావరణంలో శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని చీరాల నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని గవినివారిపాలెం - 1,2 సచివాలయంల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సచివాలయం - 1 పరిధిలో సిమెంటు రోడ్లు, మంచినీటి పైపులైన్లు, గ్రావెల్ రోడ్లు, కమ్యూనిటీ టాయ్ లెట్లు రూ.కోటి ఇరవై ఐదు లక్షల యాభై వేలతో నిర్మించడం జరిగిందన్నారు. సచివాలయం - 2 పరిధిలో రూ.70 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం తన తండ్రి కరణం బలరాం వల్లనే సాధ్యం అయ్యిందన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఎదురైనా అధికారులతో మమేకమై పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్లు అంకిత భావంతో పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. అర్హులకు ధ్రువ పత్రాలను అందించారు. ప్రత్యేక అధికారులు చంద్ర శేఖర్ రెడ్డి, అబ్దుల్ సత్తార్, ఎంపీడీఓ నేతాజీ, తహశీల్దార్ ప్రభాకర రావు, ఏపిఎం సుబ్బారావు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కావూరి రమణారెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జనసేన, వైసీపీ నాయకుల వాగ్వాదం

విశాలాంధ్ర - చీరాల : చీరాల పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో వైసీపీ, జనసేన నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే బుధవారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా చీరాల నియోజకవర్గ వైసీపీ నాయకులు వాలంటీర్లు కలసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ చిత్ర పటాన్ని దగ్ధం చేసిన ప్రాంతంలో జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామప్రసాద్ నాయకత్వంలో జనసేన వీర మహిళలు ఆ ప్రాంతాన్ని పసుపునీళ్లతో శుద్ధి చేసి, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలభిషేకం చేసి వర్ధిల్లాలి పవన్ కళ్యాణ్ వైసిపి శ్రేణుల అరాచకత్వం నశించాలని నినాదాలు చేశారు. అక్కడికి చేరకున్న వైసిపి కార్యకర్తలు జై జగన్ అంటూ నినాదాలు చేశారు.దీంతో ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం తోపులాట చోటు చేసుకుంది.విషయం తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాలకు సర్ది చేప్పి వివాదాన్ని సద్దుమణిగించారు.

జగనన్న సురక్షతో అర్హులందరికీ పథకాలు

విశాలాంధ్ర - నిజాంపట్నం : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి జగనన్న సురక్ష కార్యక్రమంతో సంక్షేమ పథకాలు అందనున్నాయని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. గురువారం నిజాంపట్నం సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొని లబ్ధిదారులకు పలు రకాల ధృవ పత్రాలను ఉచితంగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ ప్రారంభించారని చెప్పారు.అర్హత ఉన్న వివిధ కారణాలతో సంక్షేమ పథకాలు అందని వారిని అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు గుర్తించి వారికి కూడా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు ధృవ పత్రాలను అందజేసి సంక్షేమ పథకాలు పొందేలా చేస్తారని చెప్పారు.జగనన్న సురక్ష కార్యక్రమం నెల రోజుల పాటు జరుగుతుందని ఈ కార్యక్రమంలో మొత్తం 11 రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోని నూరు శాతం సంక్షేమ లబ్ధి పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ నాజర్ ఖాన్, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ డి.చంద్రశేఖర్, సర్పంచ్ పోలేరమ్మ, ఉప సర్పంచ్ మార్కండేయులు, మోపిదేవి శివ నాగరాజు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రేపల్లెలో భారీ వర్షం..రహదారులు జలమయం

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులైన రాజ్యలక్ష్మి థియేటర్ సెంటర్, పద్మావతి థియేటర్ సెంటర్ పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ఉన్న రోడ్లు వర్షపు నీటితో నిండిపోయాయి. డ్రైనేజీలలో సిల్ట్ తీయక పోవటంతో పొంగిరోడ్లు పైకి పారటంతో ఆ ప్రాంతం దుర్గంధం వేదజల్లాయి. చిన్నపాటి వర్షం పడిన డ్రైనుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారమంతా రోడ్లపైకి చేరి నీరు నిలబడుతున్నాయి. మున్సిపల్ అధికారులు పాలకవర్గ సభ్యులు పారిశుధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేయకపోవడం చేత ఇలాంటి దుస్థితి ఏర్పడిందని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు వార్డుల్లో కూడా డ్రైనేజీ వ్యవస్థను సక్రమంగా నిర్వహించక పోవటంతో అన్ని రహదారులు జలమయమై ఇళ్లల్లోకి షాపుల్లోనికి నీళ్ల ప్రవేసించాయి.

గిరిజనుల గూడుపై కక్ష ఎందుకు..?

విశాలాంధ్ర - బాపట్ల : గిరిజనుల గూడుపై కక్ష ఎందుకంటూ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి ప్రశ్నించారు. సూర్యలంక బీచ్ వద్ద నివాసం ఉంటున్న గిరిజనుల ఇళ్లు ముందస్తు సమాచారం లేకుండా జేసీబీలతో కూల్చివేయటంతో గురువారం జనసేన నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చేందుకు టూరిజం గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం అడ్డగోలుగా కూల్చివేయటం దుర్మార్గమన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి గిరిజనులు సరైన వసతులు లేకుండా చిన్న గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారన్నారు. గిరిజనులు గుడిసెలను తీసేస్తే వీరు ఎక్కడికి వెళ్లాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి వీరికి కావాల్సిన ఆధార్ కార్డు రేషన్ కార్డులు అందించి వీరికి స్థలాన్ని కేటాయించి ఇల్లు కట్టుకోవడానికి సౌకర్యాలు కల్పించాలని జనసేన డిమాండ్ చేస్తువదన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షులు సురేంద్రబాబు, అంజనేష్, మహేష్,గోగన ఆదిశేషు, అజయ్, బాలాజీ, రాంబాబు, రాధాకృష్ణ, అంకమ్మరావు, శారబంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్

- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - కర్లపాలెం : సంక్షేమ పథకాల సృష్టికర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండల పరిధిలోని గణపవరం గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కోన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలు సృష్టికర్తగా రాష్ట్ర ప్రజల మనస్సులను గెలుచుకుని సువర్ణపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీర్తింపబడుతున్నాడని కోన రఘుపతి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 11 రకాల ఉచిత సేవలను గ్రామస్థాయిలో మంజూరు చేసే విధంగా గ్రామ సచివాలయాలను అత్యున్నతంగా తీర్చిదిద్దిన తీరు రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అధ్యాయం అన్నారు. అనంతరం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ దొంతిరెడ్డి సీతారామరెడ్డి, బాపట్ల మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కూచిపూడి శామ్యూల్ జాన్,జెడ్పిటిసి వేణుగోపాల్ రెడ్డి, ఈపిఓఆర్డి ఎలిషా బాబు, కర్లపాలెం తాహసిల్దార్ కేశవ నారాయణ, గ్రామ సర్పంచ్ దేవరకొండ అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పటిష్టతకు కృషి చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేటపాలెం మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా ఇంఛార్జి ఎంఎం కొండయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న వేటపాలెం మండలంలో అన్ని కమిటీలను పూర్తి చేసుకోవాలన్నారు. పార్టీ పటిష్టతకు మండలస్థాయిలో అన్ని గ్రామాలను పటిష్ట పరుచుకొని జాగురకతతో మెలిగి ఉండాలన్నారు. మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులతో మమేకమై ఉండి ప్రయాణం చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో నాశిక వీరభద్రయ్య, షేక్ సుభాని, బొగ్గుల పార్థసారథి పాల్గొన్నారు.

పార్టీకి ఫండ్ ఇస్తే పదవి ఇచ్చారు.. అంతా నా ఇష్టం..!

అడ్డగోలుగా దోచుకుంటున్న షాడో చైర్మన్

విశాలాంధ్ర - రేపల్లె : రాజకీయాల్లో పదవులు ఊరకనే రావు.. పార్టీ ఫండ్ రూ.50 లక్షలు ఇచ్చా, చైర్మన్ పదవి కోసం మరో రూ.30 లక్షలు ఖర్చు పెట్టా, సంపాదించాలిగా..! ఇది షాడో చైర్మన్ తరుచుగా పేల్చుతున్న మాటల తూటాలు. నిప్పులేనిదే పొగ రాదంటారు ఈ మాటలు ఎక్కడ అన్నారో తెలియదు గానీ వైసీపీ వర్గాల్లో మాత్రం చర్చినీయాంశంగా మారింది. పురపాలక సంఘంలో జరిగే ప్రతి పనికి సదరు షాడోకు కమిషన్ ఇవ్వాల్సిందేనట. ఖర్చు పెట్టిన ప్రతి రూపాయికి, నాలుగు రెట్లు సంపాదించాలనేది ఆయన లక్ష్యం అని కార్యాలయ సిబ్బందిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అట్ట ముక్క నుండి ఆటోల వరకు, సూది నుండి సున్నం వరకు ఏది కొన్న అయ్యగారికి ముడుపులు చెల్లించాల్సిందేనట. ఇటీవల జరిగిన వాలంటరీల నియామకంలో షాడో చైర్మన్ చేతివాటం ప్రదర్శించారనే ప్రచారం పట్టణంలో జోరుగా సాగుతుంది. పురపాలకసంఘాన్ని ఆర్థిక వనరుగా మార్చుకుని అందిన కాడికి దండుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూరగాయల మార్కెట్ ఆశీలు, మున్సిపల్ రోడ్డు మార్జిన్లో ఆశీలు, కబేలా వేలం పాటల్లో తనదైన శైలిలో వ్యవహరిస్తారనే పేరు తెచ్చుకున్నారు. కమిషన్లు ఇచ్చిన గుత్తేదారులకు గుట్టుచప్పుడు కాకుండా షాడో చైర్మన్ అనుమతులు మంజూరు చేస్తారనే ఆరోపణలు ఉన్నాయి. ఆశీలు పాటలకు బహిరంగ పత్రికా ప్రకటనలు ఇవ్వాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా కౌన్సిల్ తీర్మానాలు ద్వారా గుత్తేదారులకు ఇప్పిస్తున్నారంటూ అధికారులు చెబుతున్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌ల యాజమాన్య హక్కుల మార్పులు విషయంలో ఆఫీస్ చాంబర్లలో లక్షల్లో ముడుపులు తీసుకుని అనుమతులు మంజూరు చేశారనే విమర్శలు గుప్పు మంటున్నాయి. పట్టణాభివృద్ధి, ప్రజా సమస్యలు తనకు పట్టవు, ప్రజారోగ్యం, పారిశుధ్య నిర్వహణలో ఆర్థిక ప్రయోజనాలతో కూడిన అంశాలు ఉంటేనే మాట్లాడండి అంటూ అధికారులకు హిత బోధ చేస్తాడని చెప్తున్నారు. పురపాలకసంఘ ప్రత్యేక నిధులతో చేసే అభివృద్ధి పనులలో బినామీ కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తారని అంటున్నారు. గుత్తేదారుల పేరుతో టెండర్లు వేసి, వారు చెయ్యాల్సిన పనులకు సదరు షాడో చైర్మన్ మసిపూసి మమ అనిపించి బిల్లులు మంజూరు చేపిస్తాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇతని ప్రవర్తన తీరు అధికార పార్టీ ప్రతిష్టను మసక పరుస్తుందనే చర్చ ప్రజల్లో జరుగుతోంది. ఇప్పటికైనా పార్టీ పెద్దలు పురపాలనలో షాడో చర్యలను నియంత్రించక పోతే పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పట్టణ ప్రజలు ఘంటాపథంగా హెచ్చరిస్తున్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

ప్రజా సంక్షేమమే లక్ష్యం: ఎంపీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వం లక్ష్యమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. గురువారం నిజాంపట్నం - 4 సచివాలయం పరిధిలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వివరించడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు వారధిగా ఈ కార్యక్రమం ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం వైఎస్ జగన్ నెరవేర్చరన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు ఆర్థిక స్వాలంబన సాధించే విధంగా సుపరిపాలన సాగిస్తూ జగనన్న ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సాధించారని కొనియాడారు. కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తు అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రతి ఇంటికి చేరువ చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, ఎంపీటీసీ నాజర్ ఖాన్, వైస్ ఎంపీపీ ఉన్నవ చంటి, ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి, సర్పంచ్ పోలేరమ్మ, పల్లవసేన జిల్లా అధ్యక్షుడు మోపిదేవి శివ నాగరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రవి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర -వేటపాలెం : యువగళం పాదయాత్ర 2వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా రవి యూత్ ఆధ్వర్యంలో పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ వినాయకనగర్‌లో అన్నదాన కార్యక్రమంలో పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చీరాల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ యువతకు రాజకీయాలలో ప్రాతినిధ్యం కల్పించి మంచి వారికి, నిజాయితీపరులకు పదవులు ఇచ్చి రాజకీయాలను సమూలంగా మార్చేందుకు లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టారన్నారు. ఈప్పటికీ 2000 కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తి చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలో మహిళలకు అగ్రతాంబులం ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు ఇవ్వటం వలన ఎటువంటి ఒత్తిడి లేకుండా ఉద్యోగాన్వేషణ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతుకు రూ. 20 వేల కేటాయించటం రైతులు సాగు సన్నద్ధతకు అప్పులు చేయకుండా ఉండటానికి దోహద పడుతుందన్నారు. బీసీలకు రక్షణ చట్టం ద్వారా ఆయా వర్గాల పేదలకు రక్షణ కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి యూత్ సభ్యులు శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, చిన్న, వేణు, తదితరులు పాల్గొన్నారు.

పురందేశ్వరికి కృష్ణ చైతన్య శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : బీజేపీ నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన దగ్గుబాటి పురందేశ్వరికి జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణచైతన్య విజయవాడ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా ఒక మహిళకు అధ్యక్ష పదవిలో నియమించటం ఇదే తొలిసారి అన్నారు. బాపట్ల జిల్లాకు చెందిన పురంధేశ్వరి రాజకీయంలో బలమైన నాయకురాలిగా తన సమర్థతను నిరూపించుకుంటూ వస్తున్నారని గతంలో ఎంపీగా బాపట్లకు విశేష సేవలందించారన్నారు.

చింతామణి రేణుకమ్మకు విశేష పూజలు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో చింతామణి రేణుకమ్మ తల్లి దేవస్థానంలో అమ్మవారికి ఆషాడమాస ఉత్సవ కార్యక్రమం అర్చకులు శ్రీ నారాయణం శ్రీనివాసాచార్యులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు అభిషేకాలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు మొక్కులు చెల్లించారు. అమ్మవారికి పసుపు కుంకుమ శారీలో సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెట్రోలు బంకు నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర -పర్చూరు : మండలంలోని నూతలపాడు వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న పెట్రోల్ బంక్ స్థలాన్ని గురువారం బాపట్ల డిఎస్పి టి.వెంకటేశ్వర్లు పరిశీలించారు. ప్రజలకు, వాహనదారులకు సమస్యలు తలెత్తకుండా పెట్రోల్ బంకు నిర్మాణంకు నిరంతర అభ్యంతర పత్రం (ఎన్‌ఓసి) జారీ చేయటానికి స్థలాన్ని పరిశీలించామని డిఎస్పి వెంకటేశ్వర్లు తెలిపారు. అనంతరం శ్రీ పోలేరమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట ఎస్సై ఎస్సీ ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని చెన్నుపల్లి గ్రామంలోని ఎంపియుపి పాఠశాల విద్యార్థులకు అరవపల్లి నాగేశ్వరరావు సౌజన్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు సహకారంతో ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాల అవరోధించాలన్నారు. సమాజంలో బతకాలంటే చదివే ప్రధాన ఆయుధం అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు సొంత గ్రామానికి విద్య నేర్పిన గురువుకి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మద్దుమాల కోటేశ్వరరావు రోటరీ సభ్యులు చెరుకూరి అంజిబాబు,కోమటినేని గోపి,వెల్లలచెరువు సాంబయ్య,గరిమిడి శ్రీనివాసరావు,మాజీ అధ్యక్ష కార్యదర్శులు కొర్రపాటి కాజారావు,కుర్రా వెంకటరామయ్య,అరవపల్లి సురేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రాయన్-3 విజయవంతమవ్వాలి



విశాలాంధ్ర -చీరాల : ఇస్రో శాస్త్రవేత్తలు ప్రపంచ పరిజ్ఞానంతో రూపొందించిన చంద్రాయన్ విజయవంతమవ్వాలని, ఇది దేశానికే గర్వకారణమని ప్రతి ఒక్కరు సైన్స్‌పై అవగాహన కలిగివుండాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి అన్నారు. గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చీరాల అంబేద్కర్ సర్కిల్ వద్ద సైన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ చంద్రాయన్-3 విజయవంతమైతే రష్యా, అమెరికా, చైనాల తరువాత భారతదేశం కీర్తి ప్రతిష్టలు పొందుతుందన్నారు.